ISSN 2278-8808
An International Peer Reviewed & Referred
SCHOLARLY RESEARCH JOURNAL FOR INTERDISCIPLINARY STUDIES
UGC APROVED SR. NO. 49366
SJIF 2016 = 6.177

# "తరిగొండ వెంగమాంబ రచనల్లో సామెతల పరిశీలన"

**డా,, బండి జగన్మోహన్**

తెలుగు అధ్యాపకులు , ఎస్వీ డిగ్రీ కళాశాల, *కలకడ, చిత్తూరు.*

**1.ప్రవేశిక:**

ఏ దేవదేవుడు కలియుగంలో భారతదేశం అంతటా ఇంటింటా వెలసి ప్రత్యక్షదైవమైనాడో, ఏ భక్త రక్షకుడు నమ్మినవారికి ఆపదలను తీర్చి ఆపదమొక్కులవాడైనాడో, ఏ లోకరక్షకుడు ఏడుకొండల మధ్య వెలసి ఏడుకొండల వాడైనాడో అట్టి శ్రీ వేంకటేశ్వరుడిని ఆరాధించి తరించిన వారిలో 'మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ' ఒకరు. కలియుగ ప్రత్యక్షదైవమైన శ్రీ వేంకటేశ్వరుడిని ఆరాధించడంలో ఒక్కొక్కరిది ఒక్కొక్క రకమైన ప్రత్యేకత. అందులో కావ్యకుసుమాలతో వేంకటేశ్వరుడిని ఆరాధించి, తరించిన వారిలో మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ అగ్రగణ్యులు.

**2. విషయ వివరణ:**

సామెతలు జానపదుల నిత్యవ్యవహారంలో జీవన సత్యాలను అద్భుతంగా తెలియజేస్తాయి. ఒక భాషకున్న ప్రత్యేకమైన అస్తిత్వాన్ని, సాంస్కృతిక నేపథ్యాన్ని సమగ్రంగా తెలుసుకోవడానికి సామెతలు ఎంతగానో తోడ్పడుతాయి. వ్యక్తుల స్వీయ అనుభూతుల్లోంచి, సామాజిక ఆవరణాల్లోంచి పొందిన అనుభవాల సారమే సామెతగా రూపొందింది. ఈ అనుభవాన్ని యధాతథంగా చెప్పడంగాక ఒక యుక్తితో, చమత్కారంతో, అలంకారికంగా, తెలిసిన పోలికతో అందంగా చెప్పడం సామెతకు ఉండే ప్రత్యేక లక్షణం.

సామెతను ఆంగ్లంలో 'ప్రోవర్బ్' (Proverb) అని అంటారు. సంస్కృతంలో దీనికి 'లోకోక్తులు', 'న్యాయాలు' అనేవి చాలా దగ్గరగా ఉండే పదాలు. తెలుగులో 'సామ్య' అనే పదం నుంచి 'సామెత' పుట్టిందని కొంతమంది భాషా పండితులు చెప్తారు. దీనిని పొరుగు భాషలైన కన్నడంలో 'సామతి' అని, హిందీలో 'కహావత్' అని, తమిళులు 'పళమొళి' అని, మలయాలీలు 'పళించోల్' అని పిలుస్తారు. మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ రచనల్లో ఇటువంటి సామెతలు విస్తృతంగా కనిపిస్తాయి. వాటిని పరిశీలించి కింది విధంగా వివరించడం జరిగింది:

**2.1 ''చేసికొన్నవారు చేసికొన్నంతయు''**

"చేసికొన్నవారు చేసికొన్నంతయు
నమభవింపవలయు నండ్రు బుధులు,

కొమ్మ! నీవు చేసికొన్నంత యిక మీద
ననుభవింపు మమ్మ! వనరుహాక్షి"            ( విష్ణు పారిజాతం ., పుట 61)

**2•2 ''చల్లలమ్మిన వెనుక నుట్ల దిక్కు జూచిన గతి''**

"వెలది! విను చల్లలమ్మిన వెనుక నుట్ల
దిక్కుఁజూచిన గతి గృష్ణుఁడక్కఱగను
వచ్చినపుడు పోనాడి, మెచ్చి మగుడి
పిలిచినంతనె వచ్చునే బిసరుహాక్షి?"            ( విష్ణు పారిజాతం ., పుట 57)

**2.3 ''నిద్రబోవుచు నుండువాని పదము లొత్తినరీతి''**

"నెలత! యీ శౌరికి - నేను మ్రొక్కినను
చెలగినన్ జూడఁడా - శీర్వాద మనడు
నురుతర నిద్ర బోవుచునుండు వాని
పదము లొత్తిన రీతి - బాగాయె జూడు"            ( విష్ణు పారిజాతం ., పుట 101)

**2.4 ''గురిగింజ తనమీఁది యెఱుపేగాని యడుగు నలుపును గననేర''**

"పరగ గురిగింజ తనమీది యెఱుపేగాని
యడుగు నలుపును గననేర; దట్ల నీవు
నిక్కిదవు చాల శేషాద్రి నిలయ! వైరి
వారగజసింహ! తరిగొండ నారసింహ!"            ( విష్ణు పారిజాతం., పుట 106)

**2.5 ''పంది బురద మెచ్చుగాని పన్నీరు మెచ్చునా!''**

"పరగ బన్నీటి సౌఖ్యం కా పంది కెపుడు
దెలియ, దటువలె నీవు నా దివ్యమహిమ
లెఱుఁగనేరవు; నీ ప్రాప్తికేమి చేతు?"            ( విష్ణు పారిజాతం ., పుట 106)

**2.6 ''చంద్రుఁడుదయింపగా జూచి సారమేయ యెదిరి బెదిరించి యఱచినట్లు''**

"చంద్రుఁడుదయింపగా జూచి సారమేయ
ఎదిరి బెదిరించి యఱచినట్లీ విధమున
నీవు వెఱపించి పిలిచిన నేను రాను;
చాలు నీఁకఁబోవె! నీ ప్రేమ సత్యభామ!"            ( విష్ణు పారిజాతం., పుట 110)

**2.7 ''ఏనుగును జూచి దోమ తానెదిరి పోరఁదలచినటువలె''**

"ఏనుగును జూచి దోమ తానెదిరి పోర
దలచినటువలె నీవు నన్నలిఁగి, యిన్ని
ఎగ్గు లాడిన ఫలము నీకేమి వచ్చెఁ?
చాలు నిఁక బోవె! నీ ప్రేమ సత్యభామ!"            ( విష్ణు పారిజాతం., పుట 111)

**2.8 ''రాజహంసను జూచి గారడముఁ జేసి బకము పకపక నవ్విన పగిది''**

"రాజహంసను జూచి గారడముఁ జేసి
బకము పకపక నవ్విన పగిది నన్ను
నీవు హసియించి సారెకు నిక్కనేల?
చాలు నిఁకఁబోవె! నీ ప్రేమ సత్యభామ!" ( విష్ణు పారిజాతం ., పుట 113)

**2.9 '' బ్రాహ్మణత్వము వీడి బంట్రౌతువలె''**

"బ్రాహ్మణత్వము వీడి బంట్రౌతువలెఁ గత్తి
చేకొంటివన లజ్జ నీకు లేదు;" ( విష్ణు పారిజాతం ., పుట 113)

**2.10 ''దంతి దంత మూలములఁ జూడఁబోయెడి మూర్ఖ పగిది''**

"తరుణి! నాయుక్తిఁ దెలియక, దంతి దంత
మూలములఁ జూడఁ బోయెడి మూర్ఖ పగిది
నీవు నన్ను పాలంభింప నీతి గాదు;
చాలు నిఁక బోవె! నీ ప్రేమ సత్యభామ!" ( విష్ణు పారిజాతం., పుట 114)

**2.11 '' తావిచ్చినట్టి స్వాతంత్రుని నొకమూల నుంచి, స్వసర్వము నాక్రమించినావు''**

"తావిచ్చినట్టి స్వాతంత్రుని నొకమూల
నుంచి, స్వసర్వము నాక్రమించినావు,
మొనసి రూకల నీకు మొగము జూపనటంచు
బరమ భక్తులనైన దఱుమఁగలవు" ( విష్ణు పారిజాతం ., పుట 115)

**2.12 ''బలుమేడి చెట్టునఁ - బండ్లున్న రీతి''**

"బలుమేడి చెట్టున – బండ్లున్న రీతి
నలర నీ యందు బ్ర - హ్మాండంబు లుండుఁ" (జల క్రీడా విలాసం ., పుట 153)

**2.13 ''కాకోదరాస్యలగ్నంబైన కప్ప''**

"ఓ కంసభూప! నే - నిక్క సామెతను
నీకు జెప్పెద విను - నీ, వదెట్లనిన
కాకోదరాస్యల - గ్నంబైన కప్ప
ఆకలిచే జెంత - నరిగెడు తుట్టె
పులుఁగును డా మ్రింగ - బోయెడ వేళ
బలిమిచేతను పాము - పట్టి మ్రింగినను
తానందె మృతినొంది - తర్లిన మాడ్కి" (వాశిష్ట రామాయణం ., పుట 12)

**2.14 ''ఎలుకలు ద్రవ్విన - యింటి చందమున''**

"నా తండ్రి! రఘువర! - నాటుగా నిపుడు

నీ తండ్రి రాజ్యంబు నెమ్మదిగాను
పాలింప యువరాజ - పట్టభద్రుండ
వై లలిత సుఖంబు - లను భవింపకను
ఎలుకలు ద్రవ్విన - ఱిింటి చందమున
గలగుచు దిగబడఁ - గారణంబేమి?" ( వాశిష్ఠ రామాయణం., పుట 10)

**2.15 "పాత బట్టల విడిచి క్రొత్త బట్టల గట్టికొనిన చందమున"**

"జీవుండు - వివిధ దేహముల
బడవైచుచును పాత్ర - బట్టల విడిచి
క్రొత్త బట్టల గట్టి-కొనిన చందమున
జిత్త విభ్రాంతిచే - జీర్ణంబులైన" (వాశిష్ఠ రామాయణం., పుట 51)

**2.16 "హేమగిరితో కూచీ గట్టా ఎదిరించి పోరాడే ననెడీ సామెత"**

జ్ఞానకాంత: "శాంతీఁ బొందీ యున్నాడనీ సంతోషించే వంతేగానీ యింతా మాత్రామునకే మెచ్చేనా? వో వో భక్తీకాంతా? యిప్పుడే ముక్తీ నంటానిచ్చేనా?"
జ్ఞానకాంత : "హేమాగిరితో కూచీ గట్టా యెదిరించి పోరాడే ననెడీ సామెతగా బల్కుచున్నావే! వో వో జ్ఞానాకాంతా! స్వామి మహిమా లేమీ గన్నావే?" (ముక్తి కాంతా విలాసం., పుట 14)

**2.17 "పిచ్చిక మీద బ్రహ్మాస్త్ర ప్రయోగంబు చేసినట్లు"**

"వినవే! జ్ఞానకాంత! పిఱికి పిచ్చిక మీద బ్రహ్మాస్త్ర ప్రయోగంబు
చేసినట్లుగా, తరలి పరువెత్తే మాయను మఱి మఱ
తఱుమ వలసినది లేదు. నీవు శాంతి బొందుము" (ముక్తి కాంతా విలాసం., పుట 14 44)

"చెనటిపై పిఱికి పి - చ్చిక మీద గినిసి
యెన లేని బ్రహ్మాస్త్ర - మేసిన రీతి" (శివ నాటకం,. పుట 214)

**2.18 "మూలమునకే మోసమన్నట్లు"**

**"మొక్కబోయిన గుడి ఒనసి పైబడినంత"**

**"బూరుగు మ్రాన జిలుక పొందిన చందమాయె"**

"అయ్యయో! తేమాన మాస మూలమునకే
మోసమన్నట్లుల జేసినావు;
చెలగి బూరుగు మ్రానఁ జిలుక పొంచిన చంద
మాయె నా విధమెల్ల నాత్మనాథ!
మొక్కబోయిన గుడి మొనసి పై బడినంత" (శివ నాటకం ,. పుట 100)

**2.19 ''ఎండతో మంచు దా నెదురించు పగిది''**

**''గొండతోఁ దగరు ఢీకొన వచ్చు కరణి''**

**''మదకరితో దోమ మార్కొన్న రీతి''**

"ఓ కుందరదన! యి ట్లుల్కి పల్కెదవు; నీకు భయంబేమి - నే నుండఁగాను

ఇలలోను నెదురు త - ఱుఁగ కా గంగ పొలుపు మీఱుచు నెంత పొంగిన గాని,

నేను దృష్టించిన - నీఱుగాఁబోదె? దాని నా చెంత నిం - తగ జెప్పనేల?

తన పల్చదనమును దా నెఱుంగకను ఘన వార్థి నదలించు కాల్వ చందమున,

నెండతో మంచు దా నెదురించు పగిది గొండతో దగరు ఢీ - కొన వచ్చు కరణి

మాదకరితో దోమ - మార్కొన్న రీతి వదరి దాతో బోర - వచ్చు నా సవతి!"

(శివ నాటకం,.పుట 196)

**2.20 ''యిట్టట్టె రమ్మంటె యిల్లెల్ల చేకొని కట్టి''**

పార్వతి: "ఒసీ! యట్టట్టె రమ్మంటె యిల్లెల్ల చేకొని కట్టడి! నన్నేల రట్టు జేసెదవే?"

గంగా: "రట్టాడి సవతి! నీ విట్టి మాటాడితే యెట్లైన నీ సాటి దిట్టన్ గానఁటవే?"

(శివ నాటకం,.పుట223)

**2.21 ''తొలుత వచ్చిన చెవులఁద్రోసి, పిమ్మట వచ్చే వలనొప్పు కొమ్ములు వాడిగాదట''**

పార్వతి: "వెలదిరో! నా కన్న వెనక వచ్చితి; వింత కులుకు మాటలు నీకు కూడాదు పోవే!

గంగా: ఓసి! తొలుత వచ్చిన చెవుల ద్రోసి, పిమ్మట వచ్చే వలనొప్పు కొమ్ములు వాఁడిగాదటవే?"

(శివ నాటకం,. పుట 223)

**2.22 ''విప్రుల పోటు కప్పల కాటు పూని లేదందురు''**

"మహిని మా వంటి బ్రా - హ్మణుల కహింస విహిత ధర్మంబను - వేదపూరుషుడు

కాన విప్రుల పోటు - కప్పల కాటు పూని లేదందురు - భువి యజ్ఞములను"

(శివ నాటకం,.పుట189)

**2.23 ''వెఱపింతునని పోయి - వెఱఁగంది తానె వెఱచినట్లాయె''**

"నేమి సేయుదు? నింక - నేమి యుపాయ? మీ మానినీమణి - నెట్లు లాలింతు?

వెఱపింతునని పోయి - వెఱగంది తానె వెఱచినట్లాయె నీ - విధము భావింప"

(శివ నాటకం., పుట 166)

**2.24 ''అత్తకోడండ్రు సవతులైనట్టి వరుస''**

"అత్తకోడండ్రు సవతులైనట్టి వరుస లమర వింటిని, సంతోషమాయె;"

(శివ నాటకం,. పుట197)

**2.25 ''చింతగుంట జోగి చందమున''**

"శిఖరిజచే నేను సెలవంది యెట్లైన నీ నగరికి రాను నిశ్చయించి యున్నట్టి తఱి నిట్టి యుత్తమోత్తమమైన పత్రిక వ్రాయించి పంపినావు గాన నిల్చితి; మించి నేను వచ్చిన నీకు శ్రీ పార్వతికిఁగాక చింతగుంట జోగి చందమున నెచ్చోట నిల్చుట లేక, తిరుగ వలసియుండు దేశమెల్ల;" (శివ నాటకం ,. పుట 125)

**2.26 ''ముక్కిడిదానికి ముక్కరేల ''**

"ముడ్డికిఁ గాటు కేమిటికి? ముక్కిడిదానికి ముక్కరేల? బల్"

(తరిగొండ నృసింహ శతకం,.పుట.,72, పద్యం 71)

**2.27 ''గాడిదకేమి తెలుసు గంధము చెక్క వాసన లాంటిది''**

"గ్రుడ్డుల కేల చల్వలును? గుక్కల కేలను చీని పల్లమున్?"

(తరిగొండ నృసింహ శతకం.పుట.,72, పద్యం 71)

**2.28 ''చల్లకుఁపోయి - ముంత దాఁచినను''**

"మఱువకే పురుషుని - మగనిఁగాఁ దలచి
మురియుచున్నారు? మీ-ముచ్చట లెల్లఁ
దెలుపుఁడన్యుఁడఁగాను, - తెలియ నర్హుండ;
ఎలనాగులార! మీరేల దాఁచెదరు?
మొనసి చల్లకుఁపోయి - ముంత దాఁచినను
పని యౌని? తెల్పి యం - బరము లా మీద" (శ్రీ భాగవతము., పుట 154)

**2.29 ''అగ్గిలేనిదే పొగరాదనట్లు లాంటిది''**

"పగవాడు, మిత్రుండు - ప్రాణికి లేఁడు, జగతిలో ఁబుట్టుట - చచ్చుట కల్ల;
కారణమున్నట్లు - కార్యంబు పుట్టె; భూరిశోకంబున - బొరలకుఁడనుచుఁ" (శ్రీ భాగవతము.,పుట 42)

**3.ఉపసంహరం;**

పై విధంగా జానపదులు సామెతలను సందర్భానుసారంగా ప్రయోగించి తమ ప్రతిభను కనుబరుస్తారు. ఈ విధంగా తరిగొండ వెంగమాంబ రచనల్లో సామెతలు అత్యంత సముచితంగా మరియు సందర్భోచితంగా ప్రయోగించబడి కనిపిస్తాయి.

**ఆధార గ్రంథాలు :**

1. ''విష్ణు పారిజాతం'' - తరిగొండ వెంగమాంబ
2 .''జల క్రీడా విలాసం'' - తరిగొండ వెంగమాంబ

3. ''వాశిష్ఠ రామాయణం'' - తరిగొండ వెంగమాంబ

4. ''ముక్తి కాంతా విలాసం'' - తరిగొండ వెంగమాంబ

5. ''శివ నాటకం'' - తరిగొండ వెంగమాంబ

6 .''తరిగొండ నృసింహ శతకం'' - తరిగొండ వెంగమాంబ

7. ''శ్రీ భాగవతము'' - తరిగొండ వెంగమాంబ

8. ''తెలుగు సామెతలు జనజీవనం''- డాక్టర్ నరసింహారెడ్డి పి

9. ''చిత్తూరు జిల్లా జానపద విజ్ఞానం''-డాక్టర్ పేట శ్రీనివాసులు రెడ్డి

10. ''ఆంధ్రుల జానపద విజ్ఞానం''-డాక్టర్ ఆర్ వి ఎస్ సుందరం